
# ఇదే తీరు

'డోరవేటి'



**"హలో! గుడ్‌మాణింగ్, సర్!"**

ఇంటర్‌కమ్‌లో పిలుపందుకుని హడావుడిగా ఛాంబర్‌లోకి అడుగుపెట్టేసరికి ఆర్.డి.ఒ.గారు కలెక్టర్‌తో మాట్లాడుతున్నారు ఫోన్‌లో.

అవతలి మాటలు వినబడనంత దూరంలో ఉండటం వల్ల మా బాసు (సదరు ఆర్డీవో) గారి 'ప్రతిధ్వని' మాత్రం వినగలుగుతున్నాను.

"ఆఁ, సర్!"

"అలాగే, సర్!"

"ఒకే సర్!"

"ఎంతమందికి సర్?"

"నో! నో! నో ప్రాబ్లెం, సర్!"

"ఐ కెన్ మెనేజ్ సర్!"

"ఇట్సోకే సర్!"

"విత్ ప్లెజర్ సర్!"

"రైట్ సర్! ఉంటా సర్!"

"దొంగ వెధవ!"

చివరగా అన్న మాట మాత్రం ఫోన్ క్రెడిల్ చేశాక సుమండీ!

"అరె, కూర్చోండి రావుగారూ!" అని కుర్చీ చూపించి, సిగరెట్టు నోట్లో పెట్టుకుని అగ్గిపెట్టకోసం జేబుతడుముకున్నాడు.

వెంటనే నా జేబులోని అగ్గిపెట్టె తీసి పుల్ల గీసి, సిగరెట్ వెలిగించా (ఆయన నోట్లోది).

"థాంక్యూ, సర్!" అన్నాడు. అదే ఆయన ప్రత్యేకత. నేను సూపరిండెంట్ హోదాలో ఉన్నా. ఆయన సబార్డినేట్‌నే కదా. అయినా గౌరవం తగ్గకుండా మాట్లాడతారు.

గుండెలనిండా పొగ లాగివదిలారు.

"అది కాదు, రావుగారూ! కలెక్టరైతే మాత్రం వాడికి కొమ్ములున్నాయా? మన కలెక్టరు వెధవైతే మరీ పిరికినాకొడుకు! పొలిటీషియన్స్ అంటే ఉచ్చోసు కుంటాడు."

"ఎవడో జెడ్పీ ఛెయిర్మన్ వస్తున్నాడట. వాడికిక్కడ అన్ని ఏర్పాట్లు చేయా లట. ఆఫ్టరాల్ హి ఈజ్ ఎ జెడ్.పి. ఛెయిర్మన్! వాడికి వీడింతగా భయపడ్డమేమిటి? ఆ పంది నాకొడుక్కోసం నాలుగు రకాల వంటలు, గెస్ట్ హౌస్‌లో ఏర్పాట్లు. ఇంకా నయం, లం...ల్ని సప్లై చెయ్యమన్లేదు."

"ఛీ! ఛీ! రాన్రానూ బ్రోకరు బతుకైపోతున్నది!' చివరి మాటలు గట్టిగా అంటూ, సిగరెట్ పీకను యాష్ ట్రేలో కసిగా నొక్కాడు.

ఆ తర్వాత ఆ మహాశయుడు, అతని వెంట వచ్చే దండు, సమయం, సదుపాయాలూ వగైరా వగైరాలు డిక్టేషనిచ్చాడు.

'వీడికేం! అరిగిందా, కరిగిందా? కలెక్టరుగారు ఫోన్లో ఓ మాటనగానే పళ్లికిలిస్తూ, అలాగే సార్!

సౌదామిని
పద్మ
నీహారిక
సుందరి
ప్రియ

- అయిదుగురు
మహిళల
జీవన
గమనంలో
ఎదురైన
విచిత్రానుభవాల
కథనం

చంద్రశేఖర్ మల్లాది
సీరియల్
'మంచుతెరలు'
త్వరలో

1995 దీపావళి నవలల పోటీలో
ఎంపికైన సాధారణ ప్రచురణ
నవల!

అలాగే సార్! అంటే మాటలతోనే కాళ్లొత్తేస్తాడు. ఇప్పుడిది నా మెడకు తగిలేసి హాయిగా నవ్వుతున్నాడు వెధవ! గాడిదకొడుకు! పైసా ఖర్చుగానివ్వడు. మాటల్లో స్వర్గం చూపిస్తాడు. ఈ ఏర్పాట్లన్నిటికీ ఖర్చూ, శ్రమా ఎవడు భరించాలి? ఇట్లాంటి అదనపు ఖర్చులకోసం ఎక్కడైనా చెయ్యి చాచాలన్నా వెయ్యి కళ్లు ఒక్కటైపోతాయి!' మనసు ఘోషను అదిమిపట్టి భారంగా నా సీట్లో కెళ్లి కూర్చున్నాను.

మొహాన్ని కర్చీఫ్‌తో అద్దుకుని, నవ్వు గంధం రుద్దుకున్నాను.

"సార్!" బెల్లు నొక్కగానే చేతులు కట్టుకుని నిల్చున్నాడు మాణిక్యం (అటెండర్). వీని డ్యూటీలో ఇదొక్కటే నాకు నచ్చే అంశం.

"మాణిక్యం! బక్కప్ప సార్ (యు.డి.సి.), నారాయణ సార్ (యు.డి.సి.), సదానందం (ఎల్.డి.సి.), ఖలీల్ (ఎల్.డి.సి.)ను అర్జెంటుగా రమ్మను! నాలుగు కుర్చీలిట్లా వేసి వెళ్లు!" ఆజ్ఞ జారీ చేసి సిగరెట్ అందుకున్నాను.

* * *

"నాకు వెయ్యి రూపాయలివ్వండి, సార్!" ఎవరెవరు ఏం చెయ్యాలో పురమాయించాక నారాయణ అడిగాడు.

"డబ్బులు మాత్రం అడగొద్దు. ఇప్పుడు ఖజానా నిల్!" అన్నాను తెచ్చుకున్న నవ్వును పంచుతూ.

"గదేం సార్! గివన్నీ ఫిరీగొస్తయా?" ఖలీల్ అసహనం టెండూల్కర్ బాటయింది.

"ఏదీ ఫ్రీగా రాదు, నాయనా! మనమే ఖర్చుపెట్టాలి. ప్రస్తుతానికి మీ దగ్గరు న్న దానితో సర్దుకోండి. ఆనక డబ్బులొచ్చాక తీసుకోవచ్చు. లెక్కలు మాత్రం రాసిపెట్టండి!" మరోసారి సౌండ్‌లెస్ నవ్వు అప్రమేయంగా బయటికొచ్చింది.

"బాగున్నది సార్! బియ్యం, సరుకులైతే ఎవని దగ్గర్నో అప్పు తెస్తాం. కూర 'గాయలూ, వంటివాడి సంగతేంటి?'' బక్కప్ప నిక్కబొడుచుకున్నాడు. అతని ఆకారానికి 'క'కు ద్విత్వం అక్కర్లేదసలు.

"బానరు పని మాత్రం క్రెడిట్ ఏ మాత్రం వీలుగాదు, సారూ!" కుండ బద్దలుగొట్టాడు సదానందం.

వాతావరణమంతా నేను ముందూహించిందే గాబట్టి తుఫానును చూస్తున్న గరికపోచలా మందస్మితంతో అందుకున్నానిలా -

"ఫ్రెండ్స్! మీ ఋణం ఉంచుకునేది కాదు. ఉంచుకోం. డబ్బు రాగానే అణా పైసల్తో సహా చెల్లిస్తాం! లెక్కలు మాత్రం పక్కా రాసి ఉంచండి. ప్లీజ్, కో ఆపరేట్ మి! ఇది మనకు కొత్త కాదు కదా! మీరిక మీమీ పనులు పూర్తి చేసుకునేందుకు వెళ్లొచ్చు!" ఇంక అక్కడే ఉండటం ఆరోగ్యకరం కాదని లేచాను.

ఆఫీసు మెట్లు దిగుతుంటే గుర్తొచ్చింది. మా చిన్నమ్మాయి ఇచ్చిన కాస్మటిక్స్ లిస్ట్. టేబుల్‌మీద మరిచిపోయినట్లున్నాను. హడావుడిగా లోపలికెళ్లబోయి ఠక్కున ఆగిపోయాను.

"దొంగ లమ్డికొడుకు! వీనికేం? పండ్లన్నీ ఇకిలిస్తూ 'ఖజానా ఖాళీ!' అంటాడు. ఈడ మా దగ్గర డబ్బులు కారిపోతున్నయా? బజార్ల పోతె ఎవ్వడూ ఉద్దెరివ్వడు. ఎనకటికి దెచ్చినయ్ ఎప్పుడన్న వాపస్ ఇస్తే గద?" నారాయణ తన కొలీగ్స్‌తో అక్కసుగా అంటున్న మాటలు వింటూ చేష్టలుడిగి ఉండిపోయానలాగే.

Ⓟ